హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే – ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో " బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 1: సృష్టి నుండి బాబెలు - పరిచయం . . . . . . . . . . . . . . . . . . . . . . . 1
2. కయీను - హేబెలు . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 1: సృష్టి నుండి బాబెలు - పరిచయం

ఈ పాఠ్య భాగములు అత్యంత ప్రధానమైనవి. ఎందుకంటే సృష్టికి సంబంధించిన సత్యాలు వీటిలో వివరించబడ్డాయి. పరిణామ సిద్ధాంతం గురించి ఎంతో స్వేచ్ఛగా స్కూల్ లో విద్యార్థులకు బోధిస్తున్న ఈ దినాలలో సత్యాన్ని వారికి సరిగా వివరించుటకు ఇది చక్కని అవకాశం. దేవుని సత్యాలు వారి హృదయాలలో నాటబడునట్లు ప్రార్థించవలసిన అవసరత ఎంతో ఉంది. ఆదికాండములో మొదటి 11 అధ్యాయముల నుండి ప్రస్తుత పాఠ్య భాగములు తీసుకొనబడినవి. మీకు చక్కగా అర్థం కావడానికి ముందుగా ఈ అధ్యాయాలు చదువుకుంటే మంచిది.

* దేవుడు ఎవరు? – ఆయన గొప్ప సృష్టికర్త. ఆయన శక్తిమంతుడు, జ్ఞానవంతుడు, ప్రేమామయుడు, దయ కలిగిన వాడు, సృష్టికి అవసరమైన వాటన్నింటిని సమకూర్చే వాడు (1–4 పాఠాలు).
* మానవుడు ఎలాంటివాడు? – మానవుడు అవిధేయత,చెడుతనము, అపనమ్మకముతో నిండి తనకు ఇష్టమైన త్రోవలో నడిచేవాడు, పరిశుద్ధుడైన దేవుని న్యాయవిధులు కంటె, సాతాను యొక్క చెడు ఆలోచనలు అనుసరించేవాడు (5–7,9–10 పాఠాలు).
* పాపక్షమాపణకై దేవుని మార్గము – ఆదాము హవ్వల ద్వారా లోకములో పాపము ప్రవేశించింది, కాని దేవుడు తన కృపను బట్టి రక్తము ద్వారా పాపుల రక్షణకై మార్గాన్ని ఏర్పరిచాడు. యుక్త కాలమున దేవుని గొర్రెపిల్లగా లోకరక్షకుని గా ప్రభువైన యేసు ఈ భూమి మీదకు వచ్చి సాతాను అధికారాన్ని నాశనం చేశాడు. (6–7 పాఠాలు).
* దేవుని మార్గమును తృణీకరిస్తున్న మానవుడు – దేవుని హెచ్చరికలను దయను, సహనాన్ని మానవులు తిరస్కరిస్తూనే ఉన్నారు. జలప్రళయము తరువాత కూడా కయీను, నోవహు దినములలో వలె వారికి ఇష్టమైన చెడు త్రోవలో మానవులు నడుచుట 12వ అధ్యాయములో స్పష్టంగా చూడవచ్చు. అందువలన వారికి శిక్ష తప్పలేదు.

బైబిల్ మొత్తం అర్థం చేసుకోవడానికి ఈ అధ్యాయాలు పునాది వంటివి. ఆదికాండమును కొన్నిసార్లు “ఆదికాండము సువార్త” అని అంటారు. మానవ పతనము తరువాత దేవుడు ఏర్పరచిన రక్షణ మార్గమును మనము ఈ అధ్యాయాలలో స్పష్టంగా చూడగలము (హెబ్రీ 9:22).

# అధ్యాయము 2:   కయీను - హేబెలు

**ఆదికాండము 4:1-15**

**ఉద్దేశము/లక్ష్యము**: ప్రభువైన యేసు నందు విశ్వాసము కలిగి సరియైన మార్గములో దేవుని దగ్గరకు వచ్చిన యెడల ఆయన మనలను అంగీకరిస్తాడు అని బోధించుట.

**ముఖ్యాంశము**: మీ తల్లిదండ్రులు, తాత అవ్వలు వారు చిన్నవారుగా ఉన్నప్పుడు చేసిన పనులను గురించి మీకు చెబుతుంటారా? అనేక సంవత్సరాల క్రితం వారి జీవితాలలో జరిగిన విషయాలను పిల్లలకు చెప్పడం తల్లిదండ్రులకు, పెద్దలకు అలవాటు. కొన్ని వారాలుగా ఆదాము, హవ్వల గురించి ఆలోచిస్తున్నాము. త్వరలోనే వారికి సంతానం కూడా కలిగింది. కయీను హేబెలు అనే ఇరువురు కుమారులు వారికి మొదట పుట్టారు. ప్రపంచంలోనే మొదట పుట్టిన సంతానము కయీను, హేబెలు. తమకు పుట్టిన ఇరువురు కుమారులను బట్టి ఆదాము హవ్వలు ఎంతో సంతోషించి ఉంటారు. తరువాత వారికి అనేక మంది కుమారులు, కుమార్తెలు పుట్టారు(5:4).

ఏదెను తోటలో తమకు దేవునితో ఉన్న సహవాసం గురించి, ఎటువంటి పాపము లేని ఆ స్థలం గురించి ఆదాము హవ్వలు తమ కుమారులకు ఖచ్చితంగా చెప్పిఉంటారు. బాధ, కోపం, నిరాశ, దుఃఖం ఇలాంటివి తమకు ఆ వనములో ఉన్నంతవరకు తెలియవు అని వారు వివరించి ఉండవచ్చు. సాతాను కుయుక్తితో వారిని మోసపరచినప్పుడు, తెలివి లేనివారుగా శోధనకు గురై దేవునికి అవిధేయత చూపించారు. అప్పటి నుండి అంతా మారిపోయింది. దేవునితో ఉన్న సంబంధాన్ని పోగొట్టుకొనుట వలన జీవితం ఎంతో కష్టంగా మారిపోయింది. వారి చెడుతనాన్ని బట్టి దేవుడు ఏదెను తోటనుండి వారిని

వెళ్లగొట్టవలసి వచ్చింది. ఆదాము కష్టపడి పొలం దున్ని పంటను పండించవలసి వచ్చింది. హవ్వ ఇద్దరు కుమారులను కనిన సమయంలో ఎంతో ప్రసవవేదన అనుభవించింది. ఎంత బాధాకరమైన విషయాలు! ప్రారంభంలో ఎంతో సంతోషంగా ఉన్న ఆదాము హవ్వలు అవిధేయులై చేసిన పాపాన్ని బట్టి వారికి ఎదురైన కష్టాలు – ఈ విషయాలు అన్నీ కయీను హేబెలు ఎంతో ఆసక్తిగా విని ఉండవచ్చు. సాతానును ఓడించే ఒకని పంపుతాను అని దేవుడు చేసిన వాగ్దానాన్ని కూడా వారు కయీను, హేబెలుకు చెప్పి ఉంటారు.

**కయీను - హేబెలు**: కయీను హేబెలు పాపముతోనే జన్మించారు గనుక వారు కూడా అల్లరి పనులు చేస్తుండేవారు. గొడవలు పెట్టుకుంటూ, తిట్టుకుంటూ ఉండి ఉండవచ్చు. ఆదాము హవ్వలు చెప్పే మాటలు వినకుండా ఎంతో అసూయ, కోపముతో ఉండేవారు. వారు పెద్దవారయిన తరువాత వారి పనులు కూడా వేరైపోయాయి. కయీను వ్యవసాయం చేసి ధాన్యం, కూరగాయలు పండించాలి అని అనుకున్నాడు, కాని హేబెలు గొర్రెల కాపరి గా ఉండటానికి నిర్ణయించుకున్నాడు (4:2).

ఆదాము, హవ్వ, కయీను, హేబెలు, ఆ తరువాత పుట్టిన వారు అందరూ పాపులే అయినప్పటికి, వారు తిరిగి తన దగ్గరకు వచ్చే మార్గాన్ని దేవుడు వారికి చూపాడు. ఆదాము హవ్వలకు దేవుడు జంతువుల చర్మాలతో వస్త్రాలు చేసి కప్పాడు. ఆ సమయంలో వారి శరీరాలను కప్పుకోవడానికి జంతువుల రక్తం తప్పక చిందించబడాలి అని దేవుడు వారికి చూపాడు. దీని వలన తరువాత కాలములో ప్రభువైన యేసు ఈ లోకములోనికి వచ్చినప్పుడు సిలువపై తన రక్తాన్ని చిందించటం ద్వారా ప్రజల పాపాలను కప్పి వేయబోతున్నాడు (హెబ్రీ 9:22).

అని చూపించాడు. దేవుని గొర్రెపిల్ల అయిన యేసు వచ్చువరకు ప్రజలు తమ పాప క్షమాపణ కొరకు జంతువులను బలిగా అర్పించవలసివచ్చింది (లేవీయ17:11).

కయీను, హేబెలు తమ అర్పణలు అర్పించవలసిన సమయం వచ్చింది. కయీను తన చేనిలో నుండి కొంత ధాన్యము అర్పణగా తీసుకుని వెళ్లాలి అనుకున్నాడు. అతడు తన ధాన్యాన్ని చూచి ఎంతో గర్వంగా దేవుడు ఈ అర్పణను చూచి ఎంతో సంతోషిస్తాడు అని తలంచాడు. హేబెలు తన మందలో నుండి గొర్రెపిల్లను అర్పణగా తీసుకొని వచ్చాడు, అది అతని మందలో శ్రేష్టమైనది (4:4). హేబెలు రాళ్లతో బలిపీఠమును కట్టి దానిపై గొర్రెపిల్లను బలిగా అర్పించి ఉండవచ్చు. హేబెలు అర్పించిన అర్పణను దేవుడు అంగీకరించాడు. పరలోకం నుండి అగ్ని దిగివచ్చి ఆ అర్పణను

దహించివేసి ఉండవచ్చు. కయీను అర్పణను దేవుడు అంగీకరించలేదు. దేవుడు కోరుకున్నది అటువంటి అర్పణ కాదు. కయీను నిజమైన ప్రేమతో అర్పణను అర్పించలేదు అని దేవునికి అర్థమైంది. అందుకే దేవుడు అతని అర్పణను అంగీకరించలేదు.

**కయీను కోపము**: దేవుడు తన అర్పణను అంగీకరించకుండా హేబెలు అర్పణను అంగీకరించినందుకు కయీనుకు కోపం వచ్చింది. కయీను కోపపడటం న్యాయమేనా? కాదు, ఎందుకంటే దేవునికి ఇష్టమైన అర్పణ ఏమిటో తెలిసి కూడా అతడు అటువంటి అర్పణను తీసుకుని రాలేదు. తన సహోదరుని చూచి అసూయ, ద్వేషముతో నిండిపోయాడు. దేవుడు కయీను యెడల కూడా దయ

కలిగియున్నాడు. యెహోవా కయీనుతో – "నీకు కోపమేల? ముఖము చిన్నబుచ్చుకొనియున్నావేమి? నీవు సత్క్రియ చేసిన యెడల తలనెత్తుకొనవా?"అని అడిగాడు. కయీను పశ్చాత్తాపపడి నట్లయితే దేవుడు అతనిని,అతని అర్పణను అంగీకరించి ఉండేవాడు. కయీను తన చెడుతనమును బట్టి దేవుని మాట వినలేదు. క్షమించమని దేవుని అడగలేదు. తన తమ్ముడైన హేబెలుపై కోపము, అసూయ పెంచుకో సాగాడు. ఒకరోజు కయీను పొలములో హేబెలుతో మాట్లాడుతూ అతని మీద పడి చంపివేశాడు. తన సొంత తమ్ముని హత్య చేశాడు (1 యోహాను 3 :12). చంపివేసిన తరువాత నేలలో పాతిపెట్టాడు(4:10). తాను చేసిన పని ఎవరికీ తెలియదు అనుకున్నాడు కయీను. దేవుడు ఆదాము హవ్వలను ఏదెను తోట నుండి బయటకు వెళ్లగొట్టిన తరువాత సంభవించిన మొదటి మరణం హేబెలుది. ఎంత ఘోరమైన విషయం!

**దేవుడు కయీనుతో మాటలాడుట**: కయీను తాను చేసిన పనిని ఎవరూ చూడలేదు అనుకున్నాడు, కాని ఒకరు చూశారు. దేవునికి మరుగైనది ఏదియు లేదు గనుక ఆయన చూశాడు. దేవునికి కయీను పట్ల ఎంతో ఆగ్రహం కలిగింది. దేవుడు కయీనుతో – "నీ తమ్ముడైన హేబెలు ఎక్కడ?" అని అడిగాడు. కయీను దేవునికి అబద్ధం చెప్పాడు. హేబెలును తానే చంపినప్పటికి నాకు తెలియదు అని దేవునితో అబద్ధమాడాడు. దేవునితో అబద్ధాలు చెప్పగలను అని అనుకోవడం ఎంత బుద్ధి తక్కువ!

జరిగిన విషయం దేవునికి తెలుసు గనుక కయీనును శిక్షించవలసి వచ్చింది. కయీను ఇంటినుండి వెళ్లగొట్టబడ్డాడు. కయీను, అతని భార్య దేశదిమ్మరుల వలె తిరుగసాగారు. కయీనుకు జీవితం ఎంతో కష్టంగా మారిపోయింది. అతడు వ్యవసాయము చేస్తున్నప్పటికి పంటలు పండటం లేదు. నేల తన సారమును ఇవ్వటం మానివేసినందువలన అతడు వ్యవసాయము సరిగా చేయలేకపోయాడు(4:12). కయీను ఎంతో బాధలతో ఉన్నాడు కాని అతడు చేసిన గొప్ప నేరం వలన శిక్షను పొందక తప్పలేదు.

**సందేశము**: కయీను దేవునికి ఇష్టమైన అర్పణ కాకుండా తనకు నచ్చిన దానిని అర్పించాడు. దేవుడు సరియైన మార్గములో వెళ్లమని ప్రేమతో హెచ్చరించినప్పటికి వినిపించుకోలేదు. అతని పాపము పెరుగుతూ పెరుగుతూ పోయింది – గర్వము, అసూయ, ద్వేషము, నరహత్య, అబద్ధాలు(యూదా 11) ఇలా ఎన్నో. కయీను మోసకరమైన హృదయాన్ని పరిశీలించిన దేవుడు అతనిని శిక్షించాడు.

హేబెలు దేవుని ప్రేమించి, దేవునికి లోబడి ఉండాలని ఆశించేవాడు. దేవునికి ప్రీతికరమైన అర్పణను తెచ్చాడు. తాను మంచి మార్గంలో జీవిస్తే దేవుడు తనను అంగీకరిస్తాడు

అని హేబెలు నమ్మాడు. దేవుడు హేబెలు హృదయమును కూడా చూశాడు. హేబెలు విశ్వాసమును బట్టి దేవునికి ఇష్టమైన అర్పణను అర్పించి నీతిమంతుడుగా తీర్చబడ్డాడు అని బైబిల్ లో వ్రాయబడింది (హెబ్రీ 11:4).

**అన్వయింపు**: దేవుడు చెప్పినట్లు విని నడిచే హేబెలు వంటివారు లోకములో చాలా తక్కువ మంది ఉంటారు. ప్రభువైన యేసు సిలువపై పాపుల కొరకు ప్రాణం పెట్టిన రక్షకుడు అని విశ్వసించుట వలన మానవులు పాపక్షమాపణ పొందగలరు అని బైబిల్ లో స్పష్టంగా వ్రాయబడింది. మరి ఏ విధంగా కూడా పాపక్షమాపణ దొరకదు. ఆయనకు అంగీకారమైన అర్పణ వలె మన హృదయాలను అర్పించుట ద్వారా హేబెలు వలె మనము కూడా యేసుచేత అంగీకరించబడతాము.

ఎంతోమంది కయీను వలె ఇష్టమొచ్చినట్టు, నిర్లక్ష్యంగా దేవుని దగ్గరకు వెళ్ళవచ్చు అనుకుంటారు. చర్చికి వెళ్లడం ద్వారా, దానధర్మాలు చేయుట ద్వారా, పొరుగు వారితో, వృద్ధులతో, మంచిగా ఉండటం ద్వారా దేవుని సంతోష

పెట్టగలము అనుకుంటారు. కాని ఆ విషయాలు దేవునికి సంతోషాన్ని కలిగించలేవు. మంచి కార్యములు మనిషి యొక్క పాపాలను పోగొట్టి నీతిమంతులుగా మార్చలేవు. తనకు విధేయత చూపనివారి యెడల దేవుడు కోపము కలిగినవాడై వారిని తప్పక శిక్షిస్తాడు అని గుర్తుంచుకోవాలి.

**కంఠతవాక్యము**: యేసు (ఈ) నామము వలననే రక్షణ పొందవలెను గాని, మరి ఏ నామమున రక్షణ పొందలేము (అ.కా. 4:12).

# కయీను - హేబెలు

కయీను అర్పణ దేవుడు
లక్ష్యపెట్టలేదు కాబట్టి కయీనుకు
కోపం వచ్చింది.




# కయీను - హేబెలు

కయీను అర్పణ దేవుడు
లక్ష్యపెట్టలేదు కాబట్టి కయీనుకు
కోపం వచ్చింది.



దారంతో
ఇక్కడ
కట్టండి

హేబెలు బొమ్మను కత్తిరించి పైన ఉన్న నల్ల చుక్క దగ్గర దారంతో కట్టండి. అప్పుడు హేబెలు నిలబడినట్లు, కింద పడిపోయినట్లు బొమ్మను కదిలించవచ్చు.



# పదాలను వెతకండి

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆ | దుః | ర | త | ఋ | భి | ఘ | త | శ | త |
| ఘ | ఖ | ప | ఛ | ఘ | ఘ | భ | ఋ | భి | ప |
| ప | ము | త | స | హ | వా | సం | య | శ | శ |
| ఘ | ఏ | య | ఆ | ప | ఘ | ఢ | భి | ర | శ |
| భి | భ | ఆ | ఏ | శో | త | య | ర | భి | ఘ |
| ప | జీ | త | ము | ధ | భ | భ | ఘ | ప | భి |
| ప | త | ఏ | ర | న | శా | శ్వ | తం | ఏ | త |
| భ | ఋ | ప | ఘ | భి | ఢ | భి | భి | ప | భి |
| య | ర | ఆ | భ | భి | ఛ | య | ఏ | ఘ | భి |
| ర | ఋ | ఆ | ర | ఢ | ప | త | ప | య | ఏ |

మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.

1. సహవాసం
2. శోధన
3. దుఃఖము
4. జీతము
5. శాశ్వతం